SPANDANA Super Singer USA - 2010 Sing a Song & Support a Student

# స్పందన సూపర్ సింగర్ - USA - 2010

## సింగ్ ఎ సాంగ్ అండ్ సపోర్ట్ ఎ స్టూడెంట్

స్వచ్ఛమైన సంగీతంతో రాళ్ళు కరిగించవచ్చు, మేఘాన్ని వర్షింప చెయ్యొచ్చు, సముద్రంలో అలలు సృష్టించవచ్చు అన్నది నానుడి. అది నిజమో కాదో తెలియదు కాని, సంగీతంతో నిరుపేద విద్యార్థులు చదువుకోవచ్చు, నిరాశ్రయులు ఆశ్రయం పొందవచ్చు, నిర్భాగ్యులు అందుకోలేని ఆరోగ్య భాగ్యాన్ని అందుకోవచ్చు. ఆశ్చర్యంగా, నమ్మలేని నిజంగా ఉంది కదా. సంగీతానికి సమాజ సేవకి సంబంధం ఏమిటని అందరు అనుకుంటారు, మరి కొందరు ఇది అసాధ్యం అనీ అంటారు. ఈ అనితర సాధ్యమైన సత్సంకల్పాన్ని సుసాధ్యం చేయటానికి ప్రవాస భారతీయులచే ఏర్పడిన "స్పందన ఫౌండేషన్" స్వచ్ఛంద సంస్థ శ్రీకారం చుట్టి, ఉత్తర అమెరికాలోని అన్ని పట్టణాలలోని ప్రవాస భారతీయ చిన్నారులకు భారతీయ సంస్కృతి, సంగీత విలువల్ని పరిచయం చేయటానికి మరియు సంగీత సాగరంలోని ముత్యాల్ని వెలికి తీయటానికి "స్పందన సూపర్ సింగర్ – USA 2010 " అనే సత్కార్యానికి రూపకల్పన చేసింది.

ఈ "స్పందన సూపర్ సింగర్" కార్యక్రమాన్ని "సింగ్ ఎ సాంగ్ అండ్ సపోర్ట్ ఎ స్టూడెంట్" అనే నినాదంతో ఛారిటీ కార్యక్రమగా రూపొందించి, తద్వారా సేకరించిన మొత్తాన్ని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మనదేశంలోని ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ తదితర రాష్ట్రాలలో ప్రభుత్వ పాఠశాలల లోని సుమారు 4,000 మంది ప్రతిభగల నిరుపేద విద్యార్థులకు ప్రతిభ – 2010 ప్రాజెక్ట్ ద్వార అందచేయటానికి పకడ్బంది ప్రణాళికతో, ఉత్తర అమెరికా అంతటా 14th జూన్ నుండి 2nd ఆగష్టు వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించటానికి స్పందన ఫౌండేషన్ వ్యూహ రచన చేసింది.

ప్రతి సంవత్సరం స్పందన విన్నూత్నంగా నిర్వహించే ప్రతిభ ప్రాజెక్ట్ ద్వారా, వివిధ రాష్ట్రాలకి చెందిన ప్రవాసులని తమ తమ గ్రామాల్లో మరియు తాము చదువుకున్న పాఠశాలలో ప్రతిభావంతులైన పేద విద్యార్థుల్ని చదివించుమని ప్రోత్సాహిస్తూ, వారు ఎంపిక చేసిన స్కూల్స్‌లో ఇరవైకి పైగా విద్యార్థుల్ని చదివిస్తుంది. ప్రవాసాంధ్రులు స్థాపించినందున మొదటగా ఆంధ్రప్రదేశ్‌లో మొదలైన స్పందన కార్యక్రమాలు, క్రమంగా విస్తరించి ఈరోజు అయిదు రాష్ట్రాల్లో జరుగుతుండటం విశేషం. అలా వందలాది ప్రవాసులని సమాజ సేవ కార్యక్రమాల్లో నిమగ్నం చేస్తూ తద్వారా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకి బంగారు బాట పరుస్తోంది.

సంగీతానికి భాషా వారధులు లేవనే విషయం మనందరికి విదితమే! తెలుగు, తమిళ, కన్నడ, హిందీ మొదలగు భాషల్లో ఉత్తర అమెరికాలోని అన్ని ప్రధాన పట్టణాలలో ప్రాంతీయంగా వయో పరిమితి లేకుండా ఆసక్తి, అభిరుచి కల సంగీత కళాకారులందరికి సుశిక్షుతులు, సుపరిచితులు మరియు సుప్రసిద్ధులు అయిన సినీ చిత్ర నేపధ్యగాయకులు, సంగీత కళాకారులూ అయిన శ్రీ పార్ధ సారధి మరియు శ్రీ మల్లికార్జున్ మొదలగు వారితో 2 వారాలపాటు ప్రత్యేక శిక్షణతో సినీ మరియు జానపద సంగీతంలోని మెళకువల్ని నేర్పించి, తదుపరి ప్రాంతీయంగా జరిగే సంగీత విభావరిలో పాల్గొనే అవకాశం ఈ స్పందన సూపర్ సింగర్ కార్యక్రమం ద్వారా కల్పిస్తారు. శిక్షణ శిబిరాలు నిర్వహించే పట్టణాలకి దూరంగా వుండే గాయనీ గాయకుల సౌకర్యార్థం ఆన్ లైన్ అడిషన్ టెస్ట్ నిర్వహించి, వారిలో ప్రతిభావంతులైన వారిని ఎంపిక చేసి సంగీత విభావరిలో పాల్గొనే అవకాశం కల్పిస్తారు.

ప్రాంతీయంగా జరిగిన సంగీత విభావరిలో ప్రధమ స్థానం పొందిన కళాకారులకు "స్పందన సూపర్ సింగర్ – ప్రాంతీయ టైటిల్" ను బహుకరించి, మొదటి ఐదు స్థానాల్లో నిలచిన వారిని జాతీయ స్థాయిలో జరిగే "స్పందన సూపర్ సింగర్ – USA 2010 " మెగా ఫైనల్ పోటికి అర్హులుగా ప్రకటిస్తారు.

ఈ విధంగా అన్ని ప్రధాన పట్టణాల్లో ప్రాంతీయంగా గెలుపొందిన కళాకారులు జాతీయ స్థాయిలో పోటీపడతారు. ఈ జాతీయ స్థాయి పోటిలలో విజేతలుగా నిలిచిన వారిని "స్పందన సూపర్ సింగర్ – USA 2010 " టైటిల్ వరిస్తుంది. ఈ టైటిల్‌తో పాటు వీరికి స్పందన ఫౌండేషన్ ప్రత్యేకంగా రూపొందిస్తున్న మ్యూజిక్ ఆల్బంలో కూడా పాడడానికి అవకాశం ఇస్తారు. ఈ మెగా ఫైనల్ పోటిలకు న్యాయ నిర్ణేతలుగా మన దేశం నుండి ప్రఖ్యాత సినీ చిత్ర నేపధ్యగాయకులు, సంగీత దర్శకులను ఆహ్వానించటం జరుగుతుంది.

ఈ "స్పందన సూపర్ సింగర్" కార్యక్రమం ఉత్తర అమెరికాలో వేసవి కాలంలో ప్రవాస భారతీయ చిన్నారులు, పెద్ద వారు వారి, వారి వేసవి సెలవుల్ని సద్వినియోగం చేసుకుంటూ తమ అభిరుచిలో ఆరితేరడానికే గాక మన స్వదేశంలో సుమారు 4000 మంది నిరుపేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది అవుతుంది.

ఈ కార్యక్రమంపై మరిన్ని వివరాలకై తమని www.spandanasupersinger.com ద్వారా సంప్రదించాలని లేదా sss@spandana.org కి ఈమెయిలు చేయాలని నిర్వాహకులు తెలిపారు.